క్లుప్తంగా

కిరాణంలో రేషన్ బియ్యం అమ్మడం నేరం

చింతపల్లి : రేషన్ బియ్యం కిరాణ దుకాణాల్లో అమ్మితే నేరమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. ఆదివారం చింతపల్లిలోని పలు కిరాణ దుకాణాల్లో తనిఖీ చేసి మాట్లాడారు. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొని దుకాణాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దు

నాగార్జునసాగర్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు నందికొండ మున్సిపాలిటీలోని హిల్ కాలనీలో రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ దీక్షలో అందుగుల రాజీవ్, రాహుల్, లక్ష్మయ్య, మహారాజుల సేవాసంఘం సభ్యులు వీరబాబు, బద్రి, పుల్లారావు, బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు రాందాస్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్ అందజేత



దివ్యాంగుడికి వీల్‌చైర్‌ను అందజేస్తున్న రామారావు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని జంకు తండాకు చెందిన నిరుపేద ముగ్గురు దివ్యాంగులకు ఆ గ్రామానికి చెందిన మేరావతి రామారావు ఆదివారం వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ తాము ఎంతో మంది వద్దకు వీల్ చైర్ కోసం సాయం అడిగితే ఎవరూ స్పందించలేదని, రామారావు వెంటనే స్పందించి వీల్ చైర్ ఇప్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చందు నాయక్, ధనావత్ రమేష్‌నాయక్, ధనావత్ రవినాయక్, ధనావత్ నరేందర్, పవన్, రాజ్ కుమార్, స్వామినాయక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సన్మానం



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను ఆదివారం గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు కాంతనాయక్, సైదులునాయక్, బాలాజీ నాయక్, తిరుపతినాయక్, ధర్మానాయక్, లోక్య, మోతీరాం, లక్ష్మన్‌నాయక్, శ్రీనునాయక్, వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

మిర్యాలగూడ టౌన్ : కోదాడ– జడ్చర్ల జాతీయ ప్రధాన రహదారిపైన మిర్యాలగూడ మండలం ఆలగడప టోల్ గేట్, వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో ఆదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. నాకాబందీ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాలతో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో రూరల్ ఎఎస్ఐ ఉమాపతిరావు, కానిస్టేబుళ్లు మహేష్, నాగయ్య, జానీ, ప్రసాద్ తదితరులున్నారు.

ముత్యాలమ్మ జాతర

మిర్యాలగూడ : దామరచర్ల గ్రామ శివారులో పొలిమేరా ముత్యాలమ్మ జాతరను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం, వాడపల్లి, రాజగట్టు, నర్సాపురం తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద మహిళలు నిర్వహించిన కోలాటాలు పలువురిని ఆకట్టుకుంది.

నిషేధాజ్ఞలు ఎత్తివేయాలి

నల్లగొండ టూటౌన్: ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు చేయవద్దని ప్రభుత్వం ఆదేశాలు జరీచేయడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని అవమాన పరచడమే అని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మర బోయిన నాగార్జున అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిషేధం ఎత్తేయకపోతే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో క్రాంతికుమార్, లింగస్వామి గౌడ్, కిరణ్, గణేశ్, శంకర్, రాజు, వెంకన్న, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చదవాలంటే.. నడవాల్సిందే!

- స్కూళ్లకు, హాస్టల్‌కు కిలోమీటర్నర దూరం
- రద్దీగా ఉండే రహదారి వెంట నడక
- ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన
- ఉచిత బస్ సౌకర్యం ఉన్నా వృథానే



రోడ్డు వెంట నడుచుకుంటూ స్కూల్‌కి వెళ్తున్న విద్యార్థినులు

పెద్దవూర : మండల కేంద్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులు చదువుకోవడానికి ఒక చేతితో భోజనం సంచి, వీపుపై పుస్తకాల సంచిని వేసుకుని ప్రతిరోజు మూడున్నర కిలోమీటర్ల దూరం నడక తప్పడం లేదు. అది నిత్యం రద్దీగా ఉండే నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట వెళ్లాలి. దీంతో విద్యార్థినులు చదువుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ బాలికలు బడిబయట ఉండరాదన్న ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో 15ఏళ్ల క్రితం సమీకృత బాలికల వసతిగృహం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. వీరికి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు గాను మండల కేంద్రానికి కిలోమీటర్నర దూరంలో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డు పక్కన ఈ హాస్టల్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఈ హాస్టల్‌లో 320 మంది విద్యార్థినులు ఉంటున్నారు. రోడ్ల వెంట నడవాల్సి రావడంతో చాలా వరకు తల్లిదండ్రులు హాస్టల్‌కు పంపటానికి ఆసక్తి చూపడం లేదు. వీరందరిని ఒక్క ఫ్లోర్‌లోనే ఉంచాల్సి వస్తుండంతో ఇరుకుగానూ, ఇబ్బందిగాను మారింది.

నిత్యం నడక యాతన

ఈ వసతి గృహం మండల కేంద్రానికి కిలోమీటరన్నర దూరంలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్ని మండల కేంద్రంలోనే ఉన్నాయి. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి వెంట వీపుపై పుస్తకాల సంచులను మోసుకుంటూ, చేతిలో మధ్యాహ్ననికి కావాల్సిన భోజనాల బాక్స్‌లను తీసుకుని నిత్యం వెళ్తున్నారు. ఈ విషయమై మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని విద్యార్థినులు వాపోతున్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా వసతిగృహంలో మొక్కలను నాటడానికి వచ్చిన నాటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అజ్మీరా చందులాల్‌కు సైతం ఈ విషయం విన్నవించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులకు పాఠశాల యాజమాన్యం పిల్లల వద్ద నుంచి కిరాయిలు వసూలు చేసి బస్సులో తీసుకువస్తారు. ఇబ్బంది అంతా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినులదే. వర్షాకాలంలో వానలో తడుచుకుంటూ వెళ్లాల్సి రావడంతో పుస్తకాలు తడిసి ముద్దవుతున్నట్లు వాపోతున్నారు. మూడు కిలోమీటర్ల మేర నడవాల్సి రావడంతో అలసిపోతున్నారు. హాస్టల్‌కు వెళ్లాక హోం వర్క్ చేయలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం లేవగానే పాఠశాలలకు వెళ్లడానికి సిద్ధం కావటానికే సమయం సరిపోతుంది. దీంతో చదువుకు ఇబ్బందిగా మారింది. రోడ్డు వెంట బస్సులు వెళ్తున్నా, ఉదయం బస్సులు ప్రయాణికులతో నిండుగా వెళ్తుండటంతో ఆపడం లేదు.

ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి

ఈ నెల 5న హాస్టల్ తనిఖీకి వచ్చిన గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ రాగా నిత్యం నడక యాతన గురించి విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన అధికారులకు ప్రత్యామ్నాయం చూడాలని పేర్కొనగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ సమీపంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సమీకృత బాలికల వసతిగృహంలోకి మార్చి, బాలికలను ఆశ్రమ పాఠశాలలోకి మార్చితే బాలికలకు నిత్యం నడక యాతన తప్పనుందని విన్నవించారు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి మార్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అధికారులుగాని, స్వచ్ఛంద సంస్థలు గాని స్పందించి రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థినులు వేడుకుంటున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



మండల కేంద్రానికి సమీకృత బాలికల వసతిగృహం కిలోమీటర్నర దూరంలో ఉంది. దీంతో ఉదయం ఏడు గంటలకే తయారై టిఫిన్ చేసి లంచ్ బాక్స్‌లలో భోజనాన్ని పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ఉచిత బస్ సౌకర్యం ఉన్నా బస్సులు నిండుగా వస్తుండడంతో ఆపడం లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

– ఆర్.స్వాతి, తొమ్మిదో తరగతి

తరగతులకు ఆలస్యం అవుతోంది



పదో తరగతి విద్యార్థులకు నిత్యం ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఏడు గంటలకే హాస్టల్‌లో తిని మధ్యాహ్ననికి భోజనాన్ని బాక్స్‌లలో తీసుకువెళ్లాల్సి వస్తుంది. ఒక్కోసారి అన్నం చెడిపోతుంది. దీంతో ఉపవాసం ఉండాల్సి వస్తుంది. సాయంత్రం ఆరు గంటల వరకు పాఠశాలలో ఉంటున్నాం. నడవడానికి ఇబ్బందిగా ఉంది.

–ఎస్. చైతన్య, పదో తరగతి

వైభవంగా గంగమ్మ తల్లి జాతర



గంగ తెప్పలో అమ్మవారిని ఊరేగిస్తున్న యాదవులు



కటార్ల విన్యాసం చేస్తున్న యాదవులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): యాదవుల ఆరాధ్యదైవంగంగమ్మ తల్లి జాతర మండలంలోని ఎల్లాపురంలో ఆదివారం సాయంత్రం ప్రారంభమైంది. యాదవులు కుల సాంప్రదాయం ప్రకారం రాత్రి యాదవుల కులపెద్ద(పెద్దగొల్ల) ఇంటిలో అమ్మవారిని పల్లకిలో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దగొల్ల ఇంటినుంచి ప్రారంభమైన గంగ తెప్పోత్సవం కత్తుల, కటార్ల విన్యాసాలతో ఓ లింగా.. ఓ లింగా .. అంటూ గ్రామ పురవీధుల గుండా కొనసాగింది. తెప్పోత్సవాన్ని గ్రామ చివరన ఉన్న బావిలో నిమజ్జనం చేసి అమ్మవారికి యాటను బలిచ్చారు. ప్రతి రెండేళ్లకొకసారి ఈ జాతర జరుగుతుండడంతో గ్రామం మొత్తం కోలాహలంతో నిండిపోయింది. సోమవారం ఉదయం అమ్మవారి కల్యాణం, బోనాలతో గొర్రెపొట్టేళ్లను బలివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో శ్రీ కనదుర్గా సహిత ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కమిటీ ఆహ్వాన మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు బుసిరెడ్డి పాండురంగా రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి విజయ్ కుమార్ రెడ్డి, దిలీప్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ రెడ్డి, మైసయ్య, గంగాదర్, పాపయ్య, శ్రీను, కృష్ణ. యాదగిరి, వెంకన్న, సగదీశ్వర్, మధు, ధర్మారెడ్డి, ముస్తాఫ, అబ్దుల్ కరీం, నారాయణ రెడ్డి, శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న బుసిరెడ్డి పాండు రంగారెడ్డి

రూ.2800 తగ్గకుండా ధాన్యం కొనాలి



రైతుల వద్ద ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని

వేములపల్లి : రైతులు పండించిన వరి ధాన్యాన్ని రూ.2800 తగ్గకుండా కొనుగోలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పంటపొలాల వద్ద రైతుల ధాన్యాన్ని సీపీఎం నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత యాసంగి సీజన్‌లో రూ.2800కు కొనుగోలు చేసిన మిల్లర్లు ప్రస్తుతం యాసంగి సీజన్ కోతలు ప్రారంభమైనందున మిల్లర్లు సిండికేట్‌గా మారి రూ.2300, రూ.2400లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర అందక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి రూ.2800 తగ్గకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు శ్రీను, ప్రణీత్‌రెడ్డి, పుట్టల వెంకన్న, ఎల్లయ్య, అంజయ్య, సైదులు, నవీన్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

హాలియా : బాల్యంలో తమతో చదువుకున్న మిత్రుడు షేక్ మక్బూల్ అనారోగ్యానికి గురికావడంతో స్థానిక నలంద విద్యాలయంలో 1999–2000 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మక్బూల్‌కు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. హాలియా పట్టణానికి చెందిన షేక్ మక్బూల్ కొంతకాలంగా పెరాలసిస్‌తో బాధపడుతున్న విషయాన్ని బాల్య స్నేహితులు తెలుసుకొని అతడిని పరామర్శించారు. అనంతరం రూ.70వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాల్య మిత్రుడికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందించడంపై నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జలందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు యడవెల్లి రాంబాబు పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కె రాజు, పి వేణుగోపాల్, డి రాజు, శేఖర్, శివకుమార్, ఖయ్యూం, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం



హాలియా : ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న రంజిత్ యాదవ్

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెంలోని సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్ రూ. 1,00,116లను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాత రంజిత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనుముల మండల మాజీ జెడ్పీటీసీ రావుల భిక్షం యాదవ్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్, నాయకులు వెంపటి వెంకట్ నారాయణ, రావుల సైదయ్య, షేక్ గౌస్, రావుల రాజు, నల్ల సాగర్,నరేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నాగార్జునసాగర్ : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల రామారావుకు ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. హిల్‌కాలనీకి చెందిన రామారావు ఎంతో కాలంగా పెరాలసిస్‌తో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలవగానే రంజిత్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని మందుల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సాగర్ నియోజకవర్గ కన్వీనర్ చలమల్ల వెంకట్‌రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాందాస్, బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ వామనగిరి జయ్యమ్మ, కుంటిగొర్ల రాజశేఖర్, కడియం సైదులు, తెల్కపల్లి శ్రీను ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కొండమల్లేపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



గుర్రంపోడు : నవోదయ ఉన్నత పాఠశాలలో..

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాల పదో తరగతి 2011–12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం మండల కేంద్రంలోని కేఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. అనంతరం తమ పాఠశాల నాటి అనుభవాలను నెమరువేసుకున్నారు. వివిధ హోదాల్లో స్థిరపడిన తోటి స్నేహితులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రమౌళి, అంజన్‌గౌడ్, కృష్ణమూర్తి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలకేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2008–09 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులందరూ కలిసి క్షేమ సమాచారం తెలుసుకుని ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వద్దిరెడ్డి నర్సింహ్మా రెడ్డి, పన్నాల గోపాల్, ఎరుకల రామలింగం, రావుల సైదులు, రావుల వెంకటనారాయణ, కీర్తి విద్యార్థులు సుధీర్, వెంకటేష్, రమేష్, కళ్యాణి, అనూష, మహేశ్వరి, సంధ్యారాణి, ప్రవల్లిక, దివ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కొండమల్లేపల్లి : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 173మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.30లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా పేదలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని జమునామాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, దేణుధర్‌రెడ్డి, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



దేవరకొండ : సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న బాలునాయక్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పలు కాలనీల్లో రూ.90లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. అనంతరం మండలంలోని జానిగానితండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, ఆలంపల్లి నర్సింహా, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, డీఈ జీవన్, యుగంధర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, నీలం శ్రీనివాస్, మేకల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

శివాజీ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు



నాగార్జునసాగర్ : శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగార్జునసాగర్ : ఆలిండియా బంజారా సేవా సంఘం పెద్దవూర మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ముధావత్ శివాజీనాయక్ మృతి గిరిజనులకు, బీఆర్ఎస్‌కు తీరని లోటని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు, బడుగుల లింగయ్య యాదవ్‌లు అన్నారు. నందికొండలోని పైలాన్‌కాలనీలో వారి ఇంటివద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పిల్లల చదువులకు పార్టీ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రికార్ మాజీ అధ్యక్షుడు రామచంద్రనాయక్, మాజీ కౌన్సిలర్ రమేశ్‌జీ, గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, శ్రీకర్‌నాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

శివాజీ నాయక్‌కు నివాళి

పెద్దవూర : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముధావత్ శివాజీ నాయక్ మృతి ఆ పార్టీకి తీరనిలోని మాజీ ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పొట్టివానితండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముధావత్ శివాజీ నాయక్ ప్రథమ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శివాజీనాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, ఏబీఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, నాయకులు బ్రహ్మానందరెడ్డి, శ్రీకర్‌నాయక్, రవి, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, రాంకుమార్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈఓ రాములు

పెద్దవూర : పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని ఎంఈఓ తరి రాములు అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డబ్బుతో సాధ్యంకాని ఉన్నత పదవులను చదువుతో సొంతం చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలంటే భయాన్ని వీడాలని, ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను పూలమాల, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం భీమ్లా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు, డైరెక్టర్‌లు నడ్డి శ్రీనివాస్, కృష్ణయ్య, పూర్వ విద్యార్థులు రేణుక, ఖాజాబీ, వాసవి, సాయికుమార్, ప్రియాంక, ఉపాధ్యాయులు కాటేపల్లి రమేష్, సీహెచ్. చిరంజీవి, శ్రీలక్ష్మీ, రమేజా, ఉషారాణి, పుష్ప, అనిత, శైలజ, పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న శివలీల ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఆదివారం పంపిణీ చేశారు. సోషల్ సర్వీసెస్ ఆర్గనైజర్ హ్యూమన్‌రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులను సాధించి ఉన్నత విద్యను అభ్యసించి మంచి పేరు తీసుకరావాలన్నారు. ఫౌండేషన్ సభ్యులు ఏర్పుల మహేశ్వర్‌రావు, గజల స్వరూపారాణి, ఆర్‌ఎంపీలు దాసోజు కృష్ణమాచారి, బాల మాధవిల సహకారంతో విద్యార్థులు పరీక్ష సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజన్, ఫౌండేషన్ సభ్యురాలు లక్ష్మీబాయి, పాఠశాల బృందం పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సర్వే నంబర్ 115 గల భూమిలో పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. 20ఏళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్న వారిలో కొందరికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. మంచినీటి సమస్య, విద్యుత్, డ్రైయినేజీ, రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆనంద్, శ్రీనివాస్, లక్ష్మణ్‌నాయక్, కావలి కృష్ణయ్య, సత్యనారాయణచారి ఉన్నారు.